పత్రికాప్రకటన కాకినాడ, 29.6.2019.

వైద్యాధికారులు రోగులకు అందుబాటులో ఉండి సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందజేయాలని జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి ఆదేశించారు. శనివారం నాడు తాళ్లరేవు సామాజిక ఆరోగ్య కేంద్రంను కలక్టరు ఆకస్మికంగా సందర్శించారు. తొలుత జిల్లా కలక్టరు సామాజిక ఆరోగ్య కేంద్రంలోని వార్డులు పరిశీలించారు. ప్రసూతి వార్డులో సిజరిన్ చేసిన మహిళలను పరామర్శించారు. ఒక మహిళకు సిజరిన్ చేయడానికి గల కారణాలను వైద్యధికారిని ప్రశ్నించగా ఉమ్మనీరు లేనందున సిజరిన్ చేయవల్సి వచ్చిందని ఆమె వివరణ ఇచ్చారు. కలక్టరు సిహెచ్‌సి ఆకస్మిక సందర్శన సమయంలో వైద్యాధికారులు లేనందున కలక్టరు వైద్యాధికారిని ప్రశ్నించగా సాయంత్రం 4గంటల వరకు వైద్యాధికారులు అందుబాటులో ఉంటారని 4గంటల తరువాత అత్యవసర కేసులు వస్తే హాజరగుతామని ఆమె సమాధానమిచ్చారు. 30 పడకల ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని మాతా, శిశు మరణాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వాలని, తల్లిపాలు ఆవశ్యకత, పౌష్టికాహారం గురించి గర్భిణీస్త్రీలకు బాలింతలకు తెలియజేయాలన్నారు. అనంతరం కలక్టరు మురళీధర్ రెడ్డి మరుగుదొడ్డు పరిశిలించి శానిటేషన్‌కు చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రి ఆవరణంలో మొక్కలు పెంచుతున్నప్పటికి , ఇంకా ఎక్కువ మొక్కలు నాటాలని వైద్యాధికారి జయశ్రీవాసవిని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పిల్లలు వైద్యాధికారి డా. పి.అపర్ణ పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)